17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

సోమవారం | 25 మార్చి 2024 | పేజీలు 10




### ఘనంగా ముగిసిన

# శ్రీవారి తెప్పోత్సవాలు

**తిరుమల మేజర్ న్యూస్**

తిరుమలలో ఐదు రోజుల పాటు జరిగిన శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు శ్రీ మలయప్పస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు.ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను శ్రీవారి నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 గంటలకు విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీభూ సమేతంగా శ్రీమలయప్పస్వామివారు ఆశీనులై పుష్కరిణిలో ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల చిన్నజీయర్ స్వామి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.









## జ్వరాలతో మంచం పట్టిన మన్నెమాల





డేంజర్

బెల్స్ మోగిస్తున్న డెంగ్యూ..?

జ్వరంతో ఒకరు మృతి,ఆసుపత్రులకు క్యూ కడుతున్న బాధితులు.

**చిట్టమూరు మేజర్ న్యూస్**

డెంగ్యూ జ్వరాలు డేంజర్? బెల్స్ మోగిస్తున్నాయి.ఇంటికొకరు జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. వాతావరణంలో మార్పులు,దోమల బెడదే కారణంగా డెంగ్యూ తో పాటు వైరల్ జ్వరాలు విజృంభిస్తూ గత 15 రోజులుగా మంచం పట్టిన దుస్థితి చిట్టమూరు మండలం మన్నెమాల ఎస్సీ కాలనీలో నెలకుంది.స్థానికుల సమాచారం మేరకు చిట్టమూరు మండలం ఈశ్వరవాక పంచాయతీ మన్నెమాల ఎస్సీ కాలనీలో గత 20 రోజులుగా జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకు పెరిగి పోతుండటంతో భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరిగిపోతోంది.ఒక్కసారిగా ప్లేట్లెట్స్ పడిపోతున్నాయి.దీంతో మనుషులు నీరసించిపోతున్నారు.డెంగ్యూ ప్రభావంతో చిన్నపిల్లల్లోనూ కణాలు (ప్లేట్లెట్స్) తగ్గిపోతుండడంతో ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.ఇప్పటికే గ్రామానికి చెందిన ఏలుచ్చూరు రత్నయ్య జ్వరంతో తిరుపతిలో చికిత్స పొందుతూ మృతిచెందగా,మరో 12 మందికి పైగా బయట ప్రాంతాల్లోని ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.మండలంలోని ప్రయివేటు ఆసుపత్రుల్లో తగ్గక పోవడంతో నెల్లూరు,తిరుపతి,గూడూరు ,నాయుడుపేట ప్రైవేటు ఆసుపత్రిల్లో చేరి జేబులు ఖాళీ చేసుకోవాల్సిన దుస్థితి నెలకుందని వాపోయారు

మిగతా 2లో

## ఘనంగా సీకే బాబు జన్మదిన వేడుకలు



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**

చిత్తూరు మాజీ ఎమ్మెల్యే పీకే బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగింది. ఈ మేరకు ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ మాజీ ఎమ్మెల్యే సీకే బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మిగతా 2 లో

## వైకాపా భూ దాహానికి ముగ్గురు బలి

**టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్**

వైసిపి నేతల భూ దందాతోనే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఇది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనమని చిత్తూరు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ అన్నారు. ఆదివారం సాయంత్రం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ

మిగతా 2 లో

## కరపత్రాలు, పోస్టర్లపై లెక్కలు చూపండి



**ఎన్నికల అధికారి అదితి సింగ్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

ఎన్నికల ప్రచారాలలో వివిధ పార్టీలకు సంబందించి ముద్రించే కరపత్రాలు, పోస్టర్లపై లెక్కలు పక్కగా చూపాలని ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులకు తిరుపతి నియోజకవర్గ ఎన్నికల అధికారి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు కార్పొరేషన్ కార్యాలయంలో ఆదివారం నగరంలోని ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో

# వైసీపిని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయి...



**పేదల సంక్షేమం కోరే పార్టి టిడిపి ఒక్కటే**

**మంగళహారుతులు పలికి, పుష్పాలు వెదజల్లి అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్తులు**

**పూతలపట్టు టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీ మోహన్**

**ఐరాల, మేజర్‌న్యూస్...**పూతలపట్టు నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బిజేపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ ఇంటింటి ప్రచారం పూతలపట్టు మండలం ఎర్ర చేరువుపల్లి ఆదివారం ప్రారంభించారు. పూతలపట్టు మండలం, ఎర్రచెరువుపల్లె పంచాయతీలో ప్రచారానికి పర్యటించిన మురళిమోహన్ కు మహిళలు మంగళహారతులు పలికి పుష్పాలు వెదజల్లి అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎర్రచెరువుపల్లె పంచాయతీలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ 6 గ్యారంటీ పథకాల మ్యానిఫెస్టోను గ్రామస్తులకు మురళిమోహన్ వివరించారు.

మిగతా 2లో



## నేడు రేపు కుప్పంలో నారా చంద్రబాబు నాయుడు విస్తృత పర్యటన

4లో..

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



మొదటిపేజీతరువాయి....

## జ్వరాలతో మంచం పట్టిన మన్నెమాల

.గ్రామంలోని ప్రతి ఇంట్లో జ్వరాలు బెంబేలెత్తిస్తున్నాయి. ఊరు మొత్తం బిక్కుబిక్కు మంటూ గడపాల్సి వస్తోందని వాపోయారు. నాలుగైదు రోజులైనా జ్వరం తగ్గకపోవడం, ఒక్కసారిగా ప్లేట్?లెట్స్ తగ్గిపోవడంతో మళ్లీ ప్లేట్?లెట్స్ ఎక్కించుకుం టున్నామన్నారు. డెంగ్యూతో పాటు వైరల్ ఫీవర్స్ వేగంగా వ్యాపిస్తున్నాయని, ఇంట్లో ఒకరికి ఉంటే మరోకరికి సోకి, జ్వరంతో పాటు దగ్గు, జలుబు సమస్యలు తీవ్రమవుతున్నట్లు తెలిపారు. వృద్ధులు జ్వరం నుంచి బయటపడటం లేదని, దోమల కారణంగా సీజనల్ వ్యాధులు, రోగాల బారిన పడే వారి సంఖ్య పెరిగిపోతుండడం కలవరపెడుతున్నా యన్నారు. డెంగ్యూ నుండి బయట పడినా కోలుకోవడానికి సమయం పడుతోందని, కూలీ, నాలీ ద్వారా జీవనం సాగించే తాము జ్వరాలతో అప్పులు పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. జ్వరంతో వ్యక్తి చనిపోవడం, రోజురోజుకు పెరుగుతున్న జ్వరాలతో భయం గుప్పిట్లో గడపాల్సి వస్తోందన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి క్లోరినేషన్, బ్లీచింగ్ చర్యలు చేపట్టి, వైద్య శిబిరాలను నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. మండలంలో ఇప్పటికే ప్రబలిన రోగాలు, జ్వరాల బారీన పడే గ్రామాల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడం కలవరపెడుతోంది. అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వైకాపా భూ దాహానికి ముగ్గురు బలి

ఒక పక్క రాష్ట్రంలో వైసిపి మంత్రులు నేతలు భూదందా మైనింగ్, మాఫియా, ఎర్రచందన అక్రమ రవాణాకు పాల్పడుతుంటే మరోపక్క డ్రగ్స్ మాఫియా కు కేంద్ర బిందువుగా మన రాష్ట్ర ప్రభుత్వం ఉదాహరణగా చెప్పవచున్నారు. ఉచిత పథకాల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన విమర్శించారు. కేంద్ర హోం శాఖ సైతం విడుదల చేసిన డ్రగ్స్ సరఫరా వ్యవహారంలో ఏపీ నంబర్వన్ గా ఉందని ప్రకటించిందని దీనిని బట్టి చూస్తుంటే ఆంధ్రప్రదేశ్లో మాదకద్రవ్యాలు సరఫరా ఏ విధంగా సరఫరా జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో వేల కోట్ల విలువగల డ్రగ్స్ ను పట్టుకోవడమే ఉదాహరణగా చెప్పవచ్చునన్నారు. సాక్షాత్తు జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపి నాయకులు చేపట్టిన భూదందా కారణంగా పేద కుటుంబానికి చెందిన బాలసుబ్రమణ్యం, పద్మావతి, వినయ దంపతులు ఆత్మహత్యకు చేసుకున్నారని దీన్ని బట్టి చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి పాలన ఏ విధంగా సాగిందో అర్థమైందని అన్నారు.. అదేవిధంగా కొన్ని సవరణలు చేసి కోట్లాది రూపాయలు విలువచేసే భూములను కాజేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి పాలనకే సాధ్యమైందన్నారు. అలాగే విశాఖపట్నంలో డ్రగ్స్ ను తీసుకొచ్చి యువత భవిష్యత్తును సర్వనాశనం చేశారన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజల ఆస్తులను దోచుకోవడం బాధాకరమని వాపోయారు వైసీపీ నాయకులు చేపట్టిన భూ దందాలు ఇసుక, మైనింగ్ అక్రమాలు దౌర్జన్యాలను బయట పెడతామని స్పష్టం చేశారు.

### స్వామివారి పుష్కరణలో
## పౌర్ణమి పూజలు

**కార్వేటినగరం, మేజర్న్యూస్**

కార్వేటినగరం మేజర్ పంచాయతీ వెలసిన స్కాంద పుష్కరిలో పౌర్ణమి సందర్భంగా సాయంత్రం వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ జలసిరి హారతి నిర్వహించి ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతినెల పౌర్ణమి రోజు పురస్కరించుకొని వి శేష హారతి నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక స ంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గ్రామస్తులు కో రారు. సాయంత్రం కాంత్ పుష్కరిలో స్కంద పుష్కరిలో విశేష పూజలు నిర్వహించారు భక్తులు పాల్గొన్నారు.

# వైసీపీ గూటికి పలువురు నాయకులు



వైసీపీ పార్టీలోకి చేరిన టీడీపీ నాయకులు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని తల్వాయిపాడు, పెన్నేపల్లి, కానూరు, శిరసనంబేడు, బంగారమ్మపేట, జీలపాటూరు పంచాయతీ నుండి దాదాపు 200 మందికి పైగా తెలుగుదేశం పార్టీ నాయకులు టీడీపి గూటి నుండి వైసీపీ గూటికి చేరారు. మండలంలోని చిల్లకూరు లోని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నివాసం నందు ఆయన ఆధ్వర్యంలో పార్టీ చేర్పుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు, సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్టములోనే వైసీపీ అధిష్టానంలో మంచి గుర్తింపు ఉన్న మండలం ఒక్క పెళ్లకూరు మండలమని వారు పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మండలానికి ఎంతో అభివృద్ధి చేకూరిందని గత ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు వైసీపీ ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు అందాయని వారు తెలి పారు. అదేవిదంగా ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ దిశగా అడుగులు ముందుకు వేస్తామని వారు తెలిపారు. అదేవిదంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ మండలంలో అధ్యధిక మెజారిటీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నా యకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యు లు నన్నం ప్రస్కిల్లా, మండల వైసీపీ కన్వీనర్ ఒబ్బు వెంకట రత్నం, యువజన విభాగ అధ్యక్షులు ఓడూరు వినోద్ రెడ్డి, వైస్ ఎంపిపి బెల్లపు వెంకటరాఘవ రెడ్డి, జేసీస్ కన్వీనర్ రఘునా యుడు, నాయకులు మోహన్ రెడ్డి, పివి రమణ రెడ్డి, సురేం ద్ర రెడ్డి, ఎల్లు మోహన్, అట్ల కృష్ణయ్య, సాగి జితేంద్ర, బండి బాలు, కన్నలి బాలాజీ, శ్రీపురం మునిరాజ, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఇలుపూరి నాగరాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ వంశీ, తదితరులు పాల్గొన్నారు

# రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డని గెలిపించాలి

**గూడూరు రూరల్, మేజర్న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ మేరుగ మురళిధర్ని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని మేరుగ మురళి కుమారులు రేవంత్ చక్రవర్తి, హేమంత్ కళ్యాణ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆదివారం పట్టణ పరిధిలోని 3వ వార్డులో వైసీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగా మురళి కుమారులు రేవంత్ చక్రవర్తి, హేమంత్ కళ్యాణ్ ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. రేవంత్ చక్రవర్తి, మాట్లాడుతూ మా నాన్న మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని మేరుగ మురళిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కుల మతాల కతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులుబొమ్మిడి



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీనివాసులు గురవయ్య ,యూత్ ప్రెసిడెంట్ వినోద్, మైనారిటీ నాయకులు మగొద్దీన్, అల్తాఫ్, సతీష్ రెడ్డి, విజయ్, మురళి, ధనమ్మ, జయరామయ్య, వినోద్, అశోక్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకలెక్టర్, డిఎమ్హెచ్ఓ ఆదేశాలతో వడ్డి కండ్రిగలో వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

**దొరవారిసత్రం, మేజర్ న్యూస్ :**–తిరుపతి జిల్లాకలెక్టర్ లక్ష్మి శ, జిల్లావైద్యాధికారి శ్రీహరి ఆదేశాలతో పీహెచ్సీ డాక్టర్ చై తన్య స్పందించి ఆదివారం వడ్డి కండ్రిక గ్రామంలో వైద్య శి బిరం ఏర్పాటు చేశారు. ప్రతి గృహాన్నిసందర్శించివారి ఆరో గ్య పరిస్థితిలపై ఆరా తీశారు. గృహాల్లో లార్వా, ఫీవర్ సర్వే నిర్వహించారు. గతంలో కొందరు జ్వరం సోకినవారు చికిత్స పొంది స్వస్థత పొందారు. ఇద్దరు జ్వరం సోకిన వారికి వైద్యం అందించారు. ప్రతి గృహంలో జ్వరాలపై అవగాహన కల్పి స్తూ, గృహాల్లో జ్వరాలపై అవగాహన కల్పిస్తూ, తక్షణ వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. గ్రామంలో పా రిశుద్ధ్య, దోమల నివారణ కింద బ్లీచింగ్ స్ప్రే, ఫాగింగ్ వంటి చర్యలు తీసుకునేందుకు సంబంధిత ఎంపీడీవో, కార్యదర్శి చేయిస్తామని గ్రామ ప్రజలకు తెలియజేశాను. చిరు వ్యాధిగ్ర స్తులకు మందులు పంపిణీ చేసి సురక్షిత మంచిని మం చినీ టిని సేవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ గోపి కిరణ్, ఎం ఎల్ హెచ్ పి తస్లీమ్, జ్ఞానేశ్వరి, ఏఎన్ఎం వజ్రమ్మ, మహాలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశా కార్యకర్తలు సునీత, వినోదిని పాల్గొన్నారు.

### చేనేత కుటుంబం ఆత్మహత్యకు కారకులైన
## వారిపై కఠిన చర్యలు చేపట్టాలి

**వరదయ్యపాలెం, మేజర్న్యూస్:**ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో కొత్త మాధవరం చేనేత కుటుంబం పాలా సుబ్బారావు ,పద్మావతి, వినయ ఆత్మహత్యపై ఆదివారం నాడు 11 గంటల నుంచి మధ్యాహ్నం12.45 గంటల వరకు చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.వి కుప్పయ్య శెట్టి(నగరి), రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు జే.వి. రమణ(మదనపల్లె), రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వాసు(తిరుపతి), రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రామ్మోహన్ (మదనపల్లి), రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుత్తి త్యాగ రాజు(వరదయ్య పాలెం), శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు తలారి ఆంజనేయులు (శ్రీసత్యసాయి జిల్లా), చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.షణ్ముగ వర్మ (పెనుమూరు) తదితరులు పాల్గొనగా టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్లో చేనేత కుటుంబం ఆత్మహత్యపై మాట్లాడడం జరిగింది. మరణించిన కుటుంబ సభ్యులకు చేనేత కార్మిక యూనియన్ శ్రద్ధాంజలి ఘటించారు .వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గుత్తి త్యాగరాజు ఆధ్వర్యంలో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు.

మొదటిపేజీతరువాయి....

## వైసీపిని ఇంటికి పంపే రోజులు దగ్గర పడింది

రానున్న టిడిపి, జనసేన, బిజేపి ప్రభుత్వంలో ప్రజలకు అందించనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలియజేశారు. తరువాతఎర్రచెరువుపల్లె దళితవాడలో మురళిమోహన్ కు బంధువర్గం ఉండడంతో ప్రతి ఒక్కరూ ఆత్మీయంగా అక్కున చేర్చుకున్నారు. రాబోవు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పూతలపట్టులో మురళిమోహన్ ను అఖండ విజయంతో గెలిపిస్తామని ప్రజలు భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్టీ కాలనీలో మురళిమోహన్ పర్యటించారు. అక్కడ ఎస్టీలు ఎదుర్కొంటున్న పరిస్థితులను చూసి మురళిమోహన్ చల్లించి పోయారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాది కాలంలోనే ఎర్రచెరువుపల్లె ఎస్టీ కాలనీలో నూతన ఇళ్ళ నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారు. మీకు నేను ఉన్నానంటూ, ఎస్టీలకు అండగా నిలుస్తానంటూ మురళిమోహన్ ధీమా వ్యక్తంచేశారు. మురళిమోహన్ ఇచ్చిన హామీలకు ఎస్టీల కళ్ళల్లో సంతోషం వెల్లివిరిసింది. తెలుగుదేశం పార్టి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాలు లబ్ధిని మురళిమోహన్ తెలియజేశారు. ఈ సందర్భంగా మురళిమోహన్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోరే పార్టి తెలుగుదేశం పార్టి ఒక్కటే అన్నది గుర్తు చేసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టి హయాంలో జరిగిన అభివృద్ధి ఏ ప్రభుత్వంలోనూ జరగలేదని, పేదల కష్టాలు తెలియని వైసీపి ప్రభుత్వంకు ప్రజలే బుద్ది చెప్పే రోజులు దగ్గర పడ్డాయని మురళిమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో , పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద్ రావు ప్రతినిధి దగ్గుమల్ల సుధాకర్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు హిమగిరి నాయుడు, మాజీ జెడ్పిటీసీ బాబురావు, మాజీ ఎంపీపీ మురళిమోహన్, యూనిట్ ఇంఛార్జ్ రెడ్డప్ప నాయుడు, మాజీ ఎంపీటిసీ పాలకూరు బాబు, మాజీ మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు కార్తికేయ చౌదరి, మండల ఉపాధ్యక్షులు బూసిపల్లె దాము, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఇంద్రసేనా నాయుడు, క్లస్టర్ ఇన్ చార్జి నేతాజీ, పాటూరు బూత్ ఇన్ చార్జి రవి, ఎర్రచెరువుపల్లె బూత్ ఇనచార్జి చౌదరి, ఎర్రచెరువుపల్లె మాజీ సర్పంచ్ చిన్నబ్బ నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బరాజులు, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దాము, సీనియర్ నాయకులు ఊట్ల నాగరాజు నాయుడు, హేమాద్రి నాయుడు, రవి నాయుడు, చౌదరి, ధరణి, వేపనపల్లె శేషాద్రి, పురుషోత్తం, రాజేంద్ర నాయుడు, జి.సుబ్రహ్మణ్యం, జైరాం, రామానుజం, మురళి, యోగేష్, కృష్ణమూర్తి, శీను, శేఖర్, రాము, విజయ్, చార్లీ, ప్రవీతో ఎర్రచెరువుపల్లె యూత్ సభ్యులు, స్దానిక నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## కరపత్రాలు, పోస్టర్లపై లెక్కలు చూపండి

ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారాలకు సంబందించిన ముద్రించే ఏ విషయానికి ఎవరికోసం ఎన్ని పేపర్లు ముద్రించారు అనే వివరాలు కచ్చితంగా నమోదు చేసుకోవాలని, ముద్రించిన కరపత్రాలు వివరాలు ఎవరి కోసం ఎన్ని పేపర్లు ముద్రించిరో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కు, ఎన్నికల అధికారికి తప్పనిసరిగా ఒక కాపీని అందించాలన్నారు. రాజకీయ పార్టీలు, ఇండిపెండెంట్లు ముద్రించే కరపత్రాలు, పోస్టర్లలోనే ముద్రించే సంఖ్య వివరాలు లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగరంలోని ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు, కార్పొరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, స్మార్ట్ సిటీ జి.ఎం చంద్రమౌళి, డిప్యూటీ తహసీల్ధార్ జీవన్ పాల్గొన్నారు.

## ఘనంగా సీకే బాబు జన్మదిన వేడుకలు



ఈ సందర్భంగా సికె బాబు కేక్ కట్ చేసి గురజాల జగన్మో హన్ కు తినిపించారు. ఒకరినొకరు ఆలింగన చేసుకుంటూ హృదయపూర్వక వాతావరణంలో జన్మదిన వేడుకలను జరు పుకున్నారు. చాలా కాలం తర్వాత అధిక సంఖ్యలో జనసం తోహం మధ్య సీకే బాబు జన్మదిన వేడుకలు జరిగింది. తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీలతో పాటు పలు వురు నగర పుర ప్రముఖులు పలువురు వ్యాపారస్తులు తది తరులు సీకే బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఫోటో. కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సికె బాబు, చిత్రంలో గురజాల జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చర్చిలో మట్టల పండుగ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలగుంట సమీపంలో ఉన్న బతేలు షారోన్ చర్చిలో ఆదివారం మట్టల పండుగ ఘనంగా నిర్వహించారు. అదే విధంగా రాజా వీధిలో వున్న యెహోవా హీరే ప్రార్థన మందిరంలో మట్టల పండుగ జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి పురవీధులలో మట్టల పండుగ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం చర్చికి వచ్చిన విశ్వాసములందరికీ అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. పాస్టర్ సరోజని అగిస్టెన్, బాబు, విశ్వాసకులు పాల్గొ న్నారు.

## ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా సిబ్బంది ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మండలం కత్తెరపల్లిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా గ్రామంలో వైద్యాధికారి హేమ శ్రీ ఆధ్వర్యంలో ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ టిబి ఎలా వ్యాప్తి చెందు తుంది నివారణ చర్యలు ఎలా తీసుకోవాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కార్వేటి గంగమ్మ ఆలయంలో కొలువు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మ ండలం పంచాయతీ కేయంపేట పంచాయతీ పరి ధిలో ఉన్న రాజుల కండ్రిగ గ్రామం సమీపంలో ఉన్న కారేటి గంగమ్మ ఆలయంలో మూడురో జుల పాటు ఆలయంలో కొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం వద్ద ముగ్గు ఏర్పాటు చేసి అమ్మవారికి జంతుబలి సమర్పించారు ఆలయం చుట్టూ విద్యుద్దీపన ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తిరుపతి చెందిన కారేటి వంశీయులు భక్తులు మహిళ లు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి

# బుద్ధి చెప్పడానికే మరల రాజకీయాల్లోకి?

**వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులపై ప్రసన్న వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు..**

**మాజీ సెంట్రల్ బ్యాంక్ ఉపాధ్యక్షుడు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి**

**జగన్మోహన్ రెడ్డి రాకతో కోట మండలంలో టిడిపికి జోష్ -నల్లపరెడ్డి అభిమానులు**

**వేర్వేరు పార్టీల్లో ఉన్న నల్లపరెడ్లందరూ ఒకే తానులో ముక్కలే... వాళ్ళవి రాజకీయ డ్రామాలంటున్న ప్రజలు**

**కోట, మేజర్‌న్యూస్:**మాజీ మంత్రి, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి బుద్ధి చెప్పడానికే మరలా రాజకీయాల్లోకి రావలసి వస్తుందని నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. తిరుపతి జిల్లా, కోట మండలం, కోట గ్రామ దేవత శ్రీ కోటమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఆదివారం నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసన్న కుమార్ రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి దంపతులపై వ్యక్తిగత దూషణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డికి మంచి చేసిన వాళ్లను పొగడడం తిట్టడం ఆయనకుఅలవాటేనన్నారు. మీ తండ్రి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పెదనాన్న చంద్రశేఖర్ రెడ్డిలు ఎంతో హుందాగా రాజకీయాలు చేశారని.. నీలాగా వ్యక్తిగత దూషణలు, దిగజారుడు రాజకీ యాలు చేయలేదన్నారు. కోవూరులో నీవు గెలిచే పరిస్థితి లేదన్నారు. నీవల్ల నెల్లూరు జిల్లాలో అన్ని సీట్లు ఓడిపోవడం ఖాయం అన్నారు.మహిళలను గౌరవించలేని ప్రసన్నకుమార్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో.. లేకుంటే నెల్లూరు జిల్లా మహిళలే నీకు బుద్ధి చెప్తారన్నారు.ప్రసన్న కుమార్ రెడ్డి మర్యాదగా వేమిరెడ్డి దంపతులకు క్షమాపణ చెప్పు లేకుంటే పరిస్థితి మరోలా ఉంటుందని జగన్మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఈ విమర్శలతో నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరుతారనే ఊహాగానాలు ఊపొందుకున్నాయి. జగన్మోహన్ రెడ్డి టిడిపిలో చేరితే కోట మండల టిడిపిలో జోష్ వస్తుందని నల్లపురెడ్డి అభిమానులు, నాయకులు, టిడిపి కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి రాకతో గూడూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కు తిరుగులేని మెజారిటీ వస్తుందని కార్యకర్తలు అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే.. నల్లపురెడ్డి కుటుంబీకులు వేరువేరు పార్టీలలో ఉన్నప్పటికీ వాళ్లందరూ ఒకే తానులో




మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి

ముక్కలే నన్న విమర్శలు ఉన్నాయి. వాళ్ళవి రాజకీయ డ్రామాలని వివిధ పార్టీలలో ఉన్నా..నల్లపరెడ్లు అందరూ ఒక టేననే నిజాన్ని ప్రజలు చర్చించుకు ంటున్నారు. ఏది ఏమైనా నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం తీర్థం పుచ్చుకుంటే ఆ పార్టీకి ఈ నియోజకవర్గంలో మంచి భవిష్యత్తు ఉంటుందని నల్లపురెడ్డి అభిమానులు, తెలుగు దేశం కార్యకర్తలు కోరుకుంటున్నారు.

### వైయస్సార్ పార్టీ సర్పంచ్ గోవిందస్వామి

## తెలుగుదేశం పార్టీలో చేరిక

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మండలం టికేయంపేట సర్పంచి భర్త గోవిందస్వామి విజయవాడలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆయన తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ విజయానికి ప్రత్యేక కృషి చేయాలని తెలిపారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పా ర్టీ అభ్యర్థి డాక్టర్ థామస్, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, చిత్తూరు జిల్లా పార్లమెంట్ రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, బీసీ సెల్ నాయకులు రవి యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



చంద్రబాబును సన్మానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న మిద్దింటి కిషోర్

### బలిజలకు వైకాపానే

## సముచిత స్థానం కల్పించారు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్**

మండలం లోని ఎమ్మెస్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ ఆవరణలో జరిగిన పాత్రికేయ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కాపు యువ నాయకులు రాజంపేట చిత్తూర్ వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి పుంగనూరు నియోజకవర్గం రాజంపేట పార్లమెంట్లో జరిగిందన్నారు. ముఖ్యంగా బలిజలకు సముచిత స్థానం కల్పించారన్నారు. జీవితాంతం పెద్దిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటామన్నారు. ఈ నియోజకవర్గంలో బలిజలందరికీ ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించిన ఘనత పెద్దిరెడ్డి కుటుంబానికి దక్కిందన్నారు. కావున మనమందరం కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి మరియు మిథున్ రెడ్డికి మరియు తంబళ్లపల్లి శాసనసభ్యులు ద్వారకనాథ్ రెడ్డి కి ఓట్లు వేసి వేపించి వారి గెలుపులో మనం పాలు పంచుకోవాలని అభ్యర్థిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ కొత్తకోట రవి తుంగ సురేష్ మరియు కాటిపేరి రంగా, వైఎస్ఆర్సిపి యూత్ జిల్లా కార్యదర్శి పగడాల రామమూర్తి కాటి పేరి మురళి, గాజుల మోహన తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తి నానిని కలిసిన సైకం

**టిడిపి గెలుపుకు సహకరించాలని నాని వినతి**

**టిడిపి గెలుపు ఖాయమన్న సైకం**



పులవర్తినానికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న సైకం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**రాష్ట్ర మాజీ సివిల్ స్టై చైర్మన్ సైకం జయచంద్రారెడ్డి ఆదివారం టిడిపి, జనసేన, బిజెపి, ఉమ్మడి చంద్రగిరి అసెంబ్లీ అభ్యర్థి పులివర్తి నానిని కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం చంద్రగిరి రాజకీయాలపై కొంతసేపు చర్చించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు సహకరించాలని ఆయన కోరారు. చంద్రగిరి నియోజకవర్గంలో చరిత్రను తిరగరాయాలని, టిడిపి గెలుపు ప్రతి గ్రామ అభివృద్ధికి మలుపుని ఆయన తెలియజేశారు. అనంతరం సైకం జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పర్యటించి మీ గెలుపుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి అభ్యర్థి గెలుపు ఖాయమని, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం రావడం తథ్యమని ఆయన వెల్లడించారు. సైకం జయచంద్రారెడ్డితో పాటు చంద్రగిరి నియోజకవర్గ నాయకులు బుజ్జి రెడ్డి, మోహన్, రంగయ్య తదితరులు ఉన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన పూర్వ విద్యార్థులు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మేజర్ పంచాయతీ శ్రీకాకుళం రోడ్‌లో ఉన్న పచ్చికాపలం రోడ్‌లో ఉన్న అపోలో మెడికల్ షాప్ సమీపంలో రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ పాఠశాల 2003 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వేసవిలో ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రయాణికుల సౌకర్యార్థం కోసం చలివేంద్రాన్ని పూర విద్యార్థులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శశిధర్ రెడ్డి, మునిరాజు, రాజేష్, మురళి, హరి, రాధా మదన్ కుమార్, రవి, బాలాజీ, రవి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కీర్తనలు ఆలకించిన వారికి అమ్మవారి దర్శనభాగ్యం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**మండలం లోని దిగువపల్లి గ్రామపంచాయతీ లో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గం గమ్మ దేవస్థానాన్ని హైదరాబాద్ శ్రీ కీర్తన సంగీత అకాడమి వారు దర్శించుకున్నారు. ఈ అకాడమీ పర్యవేక్షకులు వేదగిరి సుహాసిని బృదం వారు శ్రీ బోయకొండ గంగమ్మ కీర్తనలను ఆలపించినారు.వారు అమ్మవారి దర్శనానికి వచ్చిన సందర్భంగా ఆలయ దర్మకర్తలి మండలి చైర్మన్ నాగరాజ రెడ్డి, కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి, వారిని సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్మకర్తల మండలి సభ్యులు భారతి, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న దృశ్యం

## ప్రచారాలతో ఊపందుకున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

**కల్లూరు, మేజర్‌న్యూస్:**చిత్తూరు జిల్లా పుంగునూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో అధికార,ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోటా పోటీగా ప్రచారాలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్ర యత్నం చేస్తున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి వర్గ ము, మరోపక్క టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి వర్గ ముగ్రామాల్లో పోటా పోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పంలో తెలుగు దేశం పార్టీని ఘోర ంగా ఓడించాలని పలు ప్రయత్నాలు కొనసాగడం జరుగుతున్నది.అదేవిధంగా టిడిపి జాతీ య అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కూడా పుంగు నూ రు టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి గెలుపునకు కృషి చేయడం జరుగు తున్నది.ఇప్పటికే పుంగనూరు నియో జకవర్గంలో పలు మండలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, వాల్ ఇంటర్లు, గ్రామ సచివాలయ ఉద్యోగులు సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని విమర్శలు రావడంతో వారిని ఉద్యోగాల నుండి జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయటం జరిగింది. ఏది ఏమైనప్ప టికీ ఇరు పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు తమదైన శైలిలో వ్యవహరిస్తూ ప్రతి గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నాయి.

# ముస్లింల భవిష్యత్తు కొరకు ఆలోచించే నాయకుడు చంద్రబాబు నాయుడు

**ముస్లిం మనోభావాలను దెబ్బతీయకుండా కాపాడిన నాయకుడు చంద్రబాబు... ముస్లిం సోదరులకు సోమవారం సాయంత్రం**
**కె.వి.ఆర్ కళ్యాణమండపం నందు చంద్రబాబు నాయుడు ఇఫ్తార్ విందు... కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా**



మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా

**కుప్పం, మేజర్‌న్యూస్:**కుప్పం మున్సిపాలిటీ లక్ష్మీపురం నందు కెవిఆర్ కళ్యాణమండపంలో ముస్లిం సోదరులకు చంద్రబాబు నాయుడు గారు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని కుప్పం ముస్లిం సహోదరులు ఇఫ్తార్ విందుకు హాజరు కావాలని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మతసామరస్యాన్ని కాపాడిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు గారే అని అన్నారు. ముస్లింల కష్టనష్టాల్లో పాలుపంచుకొని ఉపాధిలో అయితేనేమి వారికి సబ్సిడీ రుణాలు అందిస్తూ పేద కుమార్తెల వివాహాల కొరకు 50 వేల రూపాయలు పెళ్లి కుమార్తె ఖాతాలో జమ చేసిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడుని అన్నారు. ఇమామ్ కు 5000 మౌసం కు 3000 రూపాయలు ప్రతి నెల జీతాలు ఇచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారు వాఖఫ్ ఆస్తులు అన్యక్రాంతం కాకుండా వైసిపి గుండాల చేతిలో కబ్జా కాకుండా కాపాడిన నాయకుడు చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వాఖఫ్ఆస్తులు గుండాల్ల చేతుల్లో వెళ్లిపోయాయని తీవ్రంగా దుయ్యబట్టారు. ఉర్దూను రెండవ అధికారిక భాషగా ప్రకటించింది ఒక తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జగన్ రెడ్డి ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగింది అని తెలిపారు. విదేశీ విద్య ఊసే లేదని చెప్పి తెలిపారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ జగన్ రెడ్డిపూర్తిగా మూసివేసారని తెలిపారు. టిడిపి బిజెపితో మద్దతు ఉన్నా కూడా ముస్లింలకు అనేక రకాలుగా సంక్షేమ పథకాలు అందించి ముస్లింలు మనోభావాలు దెబ్బతీయకుండా వారిపై అక్రమ కేసులు పెట్టకుండా కాపాడిన పార్టీ టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు ఇప్పటి పరిస్థితుల్లో జగన్ రెడ్డి బిజెపితో మద్దతు వున్నా విషయం అందరికీ తెలిసినదే అని తెలిపారు. జగన్ రెడ్డి బిజెపితో మద్దతు పెట్టుకొని ముస్లింల సంక్షేమం గురించి ఏనాడు ఆలోచించలేదు పథకాలను కూడా పూర్తిగా ముస్లింలదరి చేరకుండా ఆపివేయడం జరిగిందని తెలిపారు. వైసీపీ నాయకులు ఎంతోమంది ముస్లింలపై హత్యలు చేశారని ముస్లింల ఆస్తులు కబ్జా చేసుకున్నారని ముస్లింలపై అక్రమ కేసులు పెట్టినా కూడా జగన్ రెడ్డి ఏ రోజు ముస్లింల గురించి వైసీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాణాల పట్ల ఖండించలేదని చెప్పి తెలిపారు. జగన్ రెడ్డికి ముస్లింల పైన ప్రేమ ఉన్నదా అన్న విషయంమనకు అర్థమవుతుందని చెప్పారు. చంద్రబాబు నాయుడుకి ముస్లింలపై ఎలాంటి ప్రేమ ఉన్నదో ఆయన ఇచ్చిన పథకాలు అల్లా ఆస్తులు కాపాడిన తీరు వల్ల ముస్లింలకు అర్థమవుతుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ భాష అన్సర్ భాష నియోజకవర్గ మైనార్టీల అధ్యక్షులు జాకీర్ ముజీబ్ గనివుల్లా నబి ఉమర చిన్న ఉమర బాబు జావిద్ ఖాన్ షబ్బీర్ అలీ జాలు మున్ ఆఫ్ ఫైరోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగానంద రెడ్డి పుట్టినరోజు వేడుకలు



శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ బి యోగానంద రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం తిరుచానూరు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుచానూరు సర్పంచ్ రామచంద్రా రెడ్డి కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం సర్పంచ్ రామచంద్రారెడ్డి నుంచి ఆశీర్వాదం అందించి బహుమతిని అందజేశారు.

## కుప్పంలో చంద్రబాబు
## నేడు రేపు రెండు రోజులు విస్తృత పర్యటన

**కుప్పం, మేజర్‌న్యూస్:**కుప్పం పట్టణంలో చంద్రబాబు నేడు రేపు రెండు రోజులు 25,26 విస్తృత పర్యటన చేయనున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. కుప్పం ఎన్టీఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. కుప్పం పట్టణంలో నారా చంద్రబాబు నాయుడు 25,26 తేదుల్లో పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. మొదట గా పి.ఈ.యస్ వైద్య కళశాల ఆసుపత్రి ఆవరణం లో హెలిప్యాడ్ ద్వారా చేరుకుంటారు. కుప్పం కొత్తపేటలో కనకప రమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. మహిళ లతో ముఖముఖీ సమీక్ష సమావేశం. నారా చంద్రబాబు నాయుడు మహిళతో మహిళా పథకాల గురించి అవగాహన కార్యక్ర ఓమం. ఎన్టీఆర్ విగ్రహం ఎదుట బహిరంగ సభ పాల్గొనున్న నారా చంద్రబాబు నాయుడు.. రంజాన్ మాసం సదర్భంగా ఇఫ్తార్ విందు హాజరుకానున్నారు. నారా చంద్రబాబు అధ్వర్యంలో వైసిపి నుండీ టీడీపీ లోకి చెరికలు. బాబు నగర్ లో ఇంటి ఇంటికి ప్రచారం పాల్గొనున్న నారా చంద్రబాబు నాయుడు. ఎన్టీఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో టీడీపీ యువత లోముఖముఖీ సమీక్ష సమావేశం. యువత భరోసా, భవిష్యత్ కార్యాచరణ, కుప్పం అభివృద్ధి గురించి సమావేశం. హంద్రీ నీవా కృష్ణ జలాల ప్రాజెక్ట్, 11 శాతం ఆగిపోయిన పనులు విషయాలు పరిశీలన.. ఎన్నికల సంసిద్ధంగా కోసం స్థానిక నాయకులతో దిశ నిర్దేశం. శాంతి భద్రతల పరిరక్షణ కుప్పం పోలీసులు సహకరించాలనీ కోరారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

## గురుజాల జగన్మోహన్ గెలుపుకు కృషి చేయండి

**టిడిపి నాయకులు విజ్ఞప్తి**



సికె బాబును సన్మానిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ఎన్నికల్లో చిత్తూరు నుంచి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురజాల జగన్మోహన్‌ను గెలుపుకు కృషి చేయాలని చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, ఆయన తనయుడు సికె సాయి కృష్ణారెడ్డిలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులిగురు మురళీ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సీకే బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయనను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువుతో సత్కరించి ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవాలన్నారు. టిడిపి నా యకులు ముని రామయ్య, కంకణాల రజినీకాంత్ నాయు డు, గెంజి సుధాకర్ రెడ్డి, బండారి బాలసుబ్రమణ్యం రెడ్డి అన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం పండుగ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**దక్షిణ ఇండియా క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో సెంటర్ లూక్ తెలుగు చర్చ్, బీటీ చర్చ్, టౌన్ చర్చ్ సంయుక్తంగా మట్టల ఆదివారం పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. నగరం లోని స్థానిక షర్మన్ పాఠశాల నుంచి గాంధీ విగ్రహం వరకు క్రైస్తవులు భారీ ర్యాలీ నిర్వహించారు. 2000 సంవత్సరాల క్రితం ప్రజలు తమును విడిపించడానికి వచ్చిన ఏ సయ్య ఏసుక్రీస్తు ప్రభువే అని గుర్తించి ఎరుషలేము పట్టణానికి ఆహ్వానించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు మట్టల ఆదివారంగా జరుపుకుంటారు. అందులో భాగంగా చిత్తూరు నగరంలోని దక్షిణ ఇండియా క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గాడిద పైన ఏసుప్రభు వేషధారుడిని ఊరేగించారు. ఏసురాజునకు జయము, హోసన్నా జయము, ఇమ్మానువేలునికి జయము అంటూ నినాదాలు చేశారు నార్త్ ఏరియా వైస్ చైర్మన్ దేవిడ్. సెయింట్ లూక్ తెలుగు చర్చ్ కార్యదర్శి రాజేష్ కోశాధికారి రాజశేఖర్ సంఘ పెద్దలు అమర్నాథ్ ఫ్రెడ్రిక్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ఊరేగింపు దృశ్యం

# “అగ్రవర్ణాలు పార్టీలు మారితే అగ్ర తాంబూలం”

**దళితులు పార్టీలు మారితే నిరసనల హోరు ?- ఇదేనా సామాజిక న్యాయం అంటే ?**

**తెదేపా జిల్లా అధికార ప్రతినిధి డా. ఎస్ నాగరాజు**

వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం ను తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఆయన తనదైన శైలిలో మండలంలోని నాయకుల ఇండ్లకు వెళ్లి నేరుగా కలుస్తూ సమన్వయం చేస్తున్నారు. అధికార పార్టీలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకుల మీద ప్రతీకారమనేది రాజకీయ అంశమే అయినప్పటికీ, పార్టీ అధిష్టానం ఆచితూచి శాసనసభ అభ్యర్థిగా నియమించడం జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ అధిష్టాన నిర్ణయమే శిరోధార్యమని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డా.ఎస్ నాగరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు,సత్యవేడు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా ఎవరిని ప్రకటించిన,దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. తెలుగుదేశం పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. అగ్రవర్ణాల నాయకులు పార్టీలు మారినప్పుడు బీసీ,ఎస్సీ, మైనారిటీ,ఓటర్లు పార్టీని చూసి ఓట్లు వేసేటప్పుడు,రిజర్వుడు అభ్యర్థి పార్టీ మారితే ఎందుకు ఆలోచించరు,అని ఆయన సూటిగా ప్రశ్నించారు. సత్యవేడు నియోజకవర్గం లో రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయి అనుబంధ సంఘాల నాయకులు సీనియర్ నాయకులు టిడిపిలో ఉన్నారు. ముఖ్యంగా సత్యవేడు నియోజకవర్గంలో ఏడు మండలాల్లో ఎవరికి వారే యమునా తీరే అన్న రీతిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు. అధిష్టానము పంపిన నియోజకవర్గ పరిశీల కులు, పూర్తిస్థాయిలో నాయకులను సమన్వయ చేయడంలో పూర్తి స్థాయిలో వైఫల్యం చెందినారుఅనుటలో సందేహం లేదు, పార్టీ శ్రేయస్సు కంటే వారి శ్రేయస్సు ని చూసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే వైఎస్సార్సీపీలో ఎంపీ సీటు కేటాయించిన వదులుకొని ప్రస్తుత శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం తెలుగుదేశం పార్టీలో చేరినారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం సత్యవేడు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం ను ప్రకటించింది. సత్యవేడు నియోజకవర్గంలో నియోజకవర్గ నాయకత్వ లోపం వల్ల పలు మండలాల్లో ఎవరికి అనుయులుగా ఉన్నారో ,వారి ఆదేశాల మేరకు ప్రస్తుత శాసనసభ అభ్యర్థిపై నిరసనలు పత్రికా ప్రకటనలు సోషల్ మీడియాలో వెల్లువెత్తు తు న్నాయి. సత్య వేడు నియోజకవర్గంలో ప్రధానంగా ఆదిత్య మాజీ ఎమ్మెల్యే కోసం ఓవర్గం,డాక్టర్ హెలెన్ హేమలత కోసం ఓ వర్గం, ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. జెడి రాజశేఖర్ తనదైన శైలిలో తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థిగా తనే అంటూ ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం,సందిగ్ధంలో ఉన్న ద్వితీయ శ్రేణి సీనియర్ నాయకులు,కార్యకర్తలు నూతన అభ్యర్థి అయితే బాగుంటుంది అనే భావనలో ఉంటున్నారు. రాష్ట్ర అధినాయకత్వం మాత్రం ప్రస్తుత శాసనసభ్యులు కోనేటి ఆదిమూలంను అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. ఏది ఏమైనా మార్పు ఉండదని సూచనలు తెలుస్తున్న, నిరసనలు మాని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యంగా ఉండి చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాలని ఉద్దేశంతో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అభ్యర్థిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి,రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగిల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విభేదాలు వీడి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ నాగరాజు కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని మరిచి కేవలం సంక్షేమాన్ని నమ్ముకుని ఎన్నికలలో విజయం సాధించాల నుకోవడం ఆస్యాస్పదమని, సత్యవేడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుమారు 30 వేల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదే శం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మరోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని ప్రజలు చూడాలని కోరుకుంటున్నారని,నియోజకవర్గంలో పార్టీల్లోని వర్గ విభేదాలను మాని అభ్యర్థి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కోరారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి రావాలి. అందుకే జనమంతా టిడిపి పాలన కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. ఇకనైనా తెలుగుదేశం పార్టీ అధిష్టానం సత్యవేడు నియోజకవర్గంలోని పార్టీ స్థితి గతులపై అధ్యయనం చేసి సరైన నిర్ణయం,తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానాన్ని మిక్కిలి ఘనతతో ప్రార్థిస్తున్నాను అని నాగరాజు అన్నారు.

## నగర టిడిపి మైనార్టీ విభాగం ఏర్పాటు

**అధ్యక్ష కార్యదర్శులుగా మహమ్మద్ రఫీ, మునాఫ్**



ధృవీకరణ పత్రాన్ని అందచేస్తున్న టీడీపీ నాయకులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**టిడిపి తిరుపతి నగర మైనారిటీ విభాగం కమిటీని తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా మునాఫ్, ఐదుగురు ఉపాధ్యక్షులు, ముగ్గురు ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఇద్దరు అధికార ప్రతినిధులు, ఐదుగురు సెక్రటరీలు, ఒకరు సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమించారు. ఈ మేరకు ఆదివారం సుగుణమ్మ నివాసంలో నగర మైనార్టీ విభాగం కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. టిడిపి నగర మైనారిటీ కమిటీ సభ్యులను రాష్ట్ర మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహబూబ్ బాషా అభినందించారు. అనంతరం నూతన మైనార్టీ కమిటీ సభ్యులు సుగుణమ్మను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు వట్టిగుంట శంకర్ నారాయణ, కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు దంపురి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, మైనారిటీ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీడీపీ అభ్యర్థి థామస్‌కు అపూర్వ స్పందన

**- సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డితో సహా పలువురు చేరిక**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంటవారిపల్లెలో ఆదివారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మన ఇంటికి మన థామస్ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. గంటవారి పల్లెలో టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్ తన అనుచరులతో మన ఇంటికి మన థామస్ కార్యక్రమంలో అడుగడుగునా ప్రజలనుంచి మంచి స్పందన లభించిందని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సిక్స్ ప్యాక్ విధానాల పట్ల ప్రజలు ఆకర్షితులైనట్లు ఆయన పేర్కొన్నారు. గంటా వారి పల్లి పంచాయతీ వైసిపి ఎంపీపీ స్వగ్రామం కావడం కోసం మెరుపు. ఆ గ్రామంలో టిడిపికి మంచి స్పందన లభించడంతో పలువురు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, వైసీపీ యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి చేరిక: గంటవారిపల్లి సర్పంచ్ పి శ్రీనాథ్ రెడ్డి, వైసీపీ యువ నాయకుడు బండి విష్ణువర్ధన్ రెడ్డితో సహా పలువురు టిడిపి అభ్యర్థి థామస్ సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకొని టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీకి అంకితభావంతో పనిచేసే గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి థామస్‌ను గెలిపించుకుంటామని వారన్నారు. అనంతరం అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనిథామస్‌పై పూలవర్షం కురిపించారు. కార్యక్రమంలో టిడిపి ప్రభావశీలులు చిట్టిబాబు, గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, కురి వికుప్పం సర్పంచ్ అబుల్ రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్,క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, టిడిపి నాయకులు బాబురెడ్డి, శివరాం యాదవ్, నరసింహ యాదవ్, జనసైనికులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# "సూపర్ సిక్స్ పథకాలు" బాబుకే సాధ్యం

**- చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల సతీమణి ప్రతిమ**



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు మండలం చిత్తూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి ప్రతిమ చిత్తూరు మండలం దిగువమాసపల్లి గ్రామ పంచాయతీలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు గురించి తెలియ చేశారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో నిత్యవసర వస్తువులు గ్యాస్ డీజిల్ విపరీతంగా పెంచి సామాన్య ప్రజలకూ భారం మోపారని చెప్పారు. చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త వీర సైనికులు లాగా పోరాడి తెలుగుదేశం చిత్తూరు నియోజకవర్గం అభ్యర్థి గురజాల జగన్మోహన్, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి దుగ్గిమల్ల ప్రసాద రావుల సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలనిలో టర్లను అభ్యర్థించారు. దిగువమాసపల్లిలోని తాళంబేడు క్రాస్ రోడ్డు అప్పయ్య గారిపల్లె చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అందరితో కలిసి వచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, చిత్తూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు శశికర్ బాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్స్ విభాగం అధ్యక్షులు మేసాక్, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు బంధువర్గం సతీష్, దిగువ మాసపల్లి మాజీ సర్పంచ్ జగదీశ్వర్ నాయుడు, రాజ్ కుమార్ , శ్రీరామనాయుడు, రేవతి, అను, లతా, లీలా, జనసేన మండల పార్టీ అధ్యక్షులు నవీన్, నారాయణస్వామి, కోటేశ్వరరావు, ఏఎన్ బాబు సుధాకర్, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసిన గాండ్ల సామజిక వర్గం ప్రతినిధులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును గాండ్ల సామజిక వర్గానికి చెందిన ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గాండ్ల కుల



చంద్రబాబుకు శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటం, గాండ్ల,తెలికుల బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు

స్తుల సమస్యను తెలుసుకుని, ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్థికంగా, సామాజి కంగా, రాజకీయంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గాండ్ల, తెలికుల సామజిక వర్గం నుండి గాండ్ల, తెలికుల బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు మాజీ ముఖ్య మంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి శ్రీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి చిత్రపటంను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు గాండ్ల, తెలికుల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ చిత్రచేడు విశాలాక్షి, గిద్దలూరి ప్రభాకర్, హరగోపాల్, సింగవరపు సత్యనారాయణ, దూదిరాము తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాలో పలువురి చేరిక

**పార్టీ ఖండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే బియ్యపు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని అక్కుర్తి గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన యువత సుమారు 25 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో సాయి, మునుస్వామి, అజయ్, గంగాధరం, విజయ్, పవన్, ప్రసాద్, కిరణ్, అశోక్, జనార్ధన్, వెంకయ్య, బాబు, దేవేంద్ర, హనుమంతు, రవి, శ్యామ్ తదితరులకు బియ్యపు మధుసూదన్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని విజయవంతంగా ప్రజలకు అందజేస్తున్న జగనన్న పాలనకు ఆకర్షితులమై అలాగే శ్రీకాళహస్తిలో ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడు బియ్యపు మధుసూదన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో మా వంతు సాయపడి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయానికి బిల్వ చెట్లు విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి నెల్లూరు జిల్లా మాచర్ల వారి పాళెం వాస్తవ్యులు కేశవరెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంలో దేవస్థానానికి 750 త్రిదళ బిల్వ చెట్లు దేవస్థానానికి విరాళంగాలి అందజేశారు. అనంతరం దాతలను ధర్మకర్తల మండలి అధ్యక్షులు స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని గంటవారిపల్లి పంచాయతీ కనికాపురం గ్రామానికి చెందిన పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివ ఆదివారం పరిశీలించారు. బూతుకు సంబంధించిన అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసిల్దారు జయంత్ కుమార్, వీఆర్వో సాంబశివరెడ్డి, కార్యదర్శి బాబు, వీఆర్ఏ ప్రేమ తదితరులు పాల్గొన్నారు.





# ఇఫ్తార్ విందులో పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి

**సోమల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ యూత్ నేత షావలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి,యువనేత పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో జెట్పీటీసీ కుసుమ మోహన్,వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి,ఎంపీపీ ఈశ్వరయ్య,వైస్ ఎంపీపీ ప్రభాకర, మండల కో ఆప్షన్ సభ్యులు మస్తాన్ వలీ,పార్టీ మండల మైనారిటీ అధ్యక్షుడు మస్తాన్ వలీ,కందూరు సర్పంచ్ బాషా మసూద్, పొదల గుంటపల్లె సర్పంచ్ జయరాం,నేతలు రమణయ్య, శ్రీరాములు, వేముల హరినాథ్,కుమార్ రాజ,షేక్ బాషా, చెన్నకేశవులు, ఐలా సూరి, జబ్బార్ సాహెబ్, ముబారక్, జుబేర్, వసీం, ముతవల్లీలు మునాఫ్ సాహెబ్,ఖాదర్ బాషా పాల్గొన్నారు.



# సుబ్రహ్మణ్యంకు సంగీత నాటక అకాడమీ అవార్డు హర్షణీయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వాయిద్య కళాకారుడు వి సుబ్రహ్మణ్యంకు సంగీత నాటిక అకాడమీ అవార్డు దక్కడం హర్షనీయమని వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రుద్రకోటి సదాశివం అన్నారు. ఈనెల 6న రాష్ట్రపతి చేతుల మీదుగా వి. సుబ్రహ్మణ్యం ఈ అవార్డును అందుకున్న సందర్భంగా ఆదివారం యూత్ హాస్టల్ లో వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం ఆధ్వర్యంలో శాలువా కప్పి గజమాల వేసి ఘనంగా సన్మానించారు. రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ వినుకొండ సుబ్రహ్మణ్యం కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు అందుకోవడం వెనుక ఎంతో కష్టం, కృషి, సహనం ఉన్నాయన్నారు. డోలు వాయిద్యంలో ఆయన దాదాపు 40 సంవత్సరాలుగా అనేక కచేరీలు నిర్వహించి విజ్ఞులు, పామరుల ప్రశంసలు అందుకున్నారని కొనియాడారు. ఏకేసి నటరాజన్‌తో కలిసి పలు కచేరీలు నిర్వహించారన్నారు. ఆల్ ఇండియా రేడియో టాప్ గ్రేడ్ ఆర్టిస్ట్‌గా ప్రశంసనీయమైన సేవలు అందించారని తెలిపారు. వి. సుబ్రహ్మణ్యం తిరుపతి జిల్లా వాసిగా గూడూరులో మాలవ్య నగర్ లో నివాసం ఉండటం చెప్పుకోదగ్గ అంశం అన్నారు. ఆ దేవదేవుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, కీర్తి ప్రతిష్టలతో, ప్రశాంతమైన జీవితం కొనసాగించాలని ప్రార్థించారు. సన్మాన గ్రహీత వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన తల్లిదండ్రులు గురువులు, ఆ దేవదేవుని ఆశీస్సులతో తాను ఈ స్థాయికి ఎదిగానని చెప్పారు. చేసే పని చిత్తశుద్ధితో ఇష్టపూర్వకంగా చేసినప్పుడే అందులో రాణించగలమని చెప్పారు. నేటి యువత తమ విలువైన సమయాన్ని తాము నేర్చుకునే విద్య కోసం కేటాయించాలని సూచించారు. ఏ పనైనా చేయడానికి ముందు లేనిపోని అనుమానాలు పెట్టుకోవడం కన్నా అందులో ప్రావీణ్యత ఎలా సంపాదించాలి, ఎలా నేర్చుకోవాలి అనే దానిపై దృష్టి సారిస్తే పురోగతి సాధిస్తారని తెలిపారు. తనను సన్మానించిన వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఇతర కార్యవర్గ సభ్యులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వి సత్యనారాయణ ఊట్లవారి పల్లి మునిరత్నం గోవింద శెట్టి, ఎస్ మునిరత్నం, బాలచందర్, ఆర్ కృష్ణా రావు, రావి పాటి సత్యనారాయణ, ఏ మునుస్వామి, ఎన్ కృష్ణమూర్తి, రామచంద్రయ్యా, ,ఎర్రయ్య వాయిద్య కళాకారులు పాల్గొన్నారు.



# దాహార్తి కోసం జనారణ్యంలో దుప్పి



**వాకాడు, మేజర్‌న్యూస్:** దారి తప్పిన చుక్కల దుప్పి ఆదివారం జనారణ్యంలోకి ప్రవేశించింది. స్థానికుల వివరాల మేరకువేసవి తాపానికి దాహార్తిని తీర్చుకోవడానికి దారి తప్పి వచ్చిన చుక్కల దుప్పి మండల కేంద్రమైన వాకాడు శివాలయంలోకి ప్రవేశించింది. దానిని గమనించిన స్థానిక యువకులు కుక్కల భారిన పడకుండా' దుప్పిని సురక్షితంగా కాపాడారు. వెంటనే టైలర్ బాషా అనే స్థానికుడు కోట మండలం కొత్తపట్నం ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులుకు సమాచారం అందించాడు. వెంటనే ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాసులు స్థానిక పశువైద్యశాలలో ప్రాథమిక వైద్య పరీక్షలు చేయించి దానిని చిట్టమూరు మండలం ఎల్లసిరి రిజర్వు ఫారెస్టులోకి క్షేమంగా వదిలిపెట్టారు.

24సీటీఆర్20 వైద్య సిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న సీహెచ్ఓ అమరనాథ్

# భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకొందాం

### – మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** వైసీపీ కుప్పం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న భరత్ ను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ వైసీపీకి ఓటు వేయాలని కుప్పం మునిసిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పరమ సముద్రం గ్రామంలో ఆదివారం వైసీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే భరత్ ను గెలిపించుకుంటే కుప్పంలో మరింత అభివృద్ధి చేసుకోవచ్చని ఓటర్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ



**సోమల, మేజర్‌న్యూస్:** క్షయవ్యాధిపై ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు ఆదివారం ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలో ఉదయం ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పూర వీధుల్లో ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా పీహెచ్సీ సీహెచ్ఓ అమరనాథ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది. నివారణ మార్గాల గురించి వివరించారు. రెండు వారాలకు మించి దగ్గుతో బాధపడుతున్న సాయంత్రం వేళ జ్వరం వచ్చినా క్షయ వ్యాధి సోకినట్లు అనుమానించవచ్చని చెప్పారు.ప్రస్తుతం రెండు రోజులు దగ్గు జ్వరం సోకి బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉన్న గల్ల పరీక్షలు చేయించు కోవాలని సూచించారు.క్షయ వ్యాధి సోకినట్లు అనుమానం ఉన్న వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పీలు రేణుక, రోజా, ఏఎన్ఎం గీత తదితరులు పాల్గొన్నారు.

# "మేము సిద్ధం! మా బూత్ సిద్ధం!"



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు రూరల్ మండలంలోని బయప్పగారి పల్లె పంచాయతీలోని బూత్ కమిటీల సభ్యులతో పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ, రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, జడ్పిటిసి మల్లికా రంగనాథం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, అందరి ఆధ్వర్యంలో సమావేశమై వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయవలసిన తరుణం ఆసన్నమైందని తెలియజేయడం జరిగింది. మళ్లీ ప్రజా సంక్షేమ పాలన,అభివృద్ధి కొనసాగాలంటే రాబోవు సార్వత్రిక ఎన్నికలలో పార్టీ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని..గ్రామ, బూత్ పరిధిలో ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని బూత్ కమిటీ సభ్యులతో సమాలోచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల,పంచాయతీ నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** జాతీయ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం చౌడేపలిలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. క్షయవ్యాధి లక్షణాలు నివారణ మార్గాలను వివరించారు. సకాలంలో వ్యాధిని గుర్చించి వైద్య సేవలు తీసుకుంటే వ్యాధి నివారణ సాధ్యమౌతుందని క్షయ' (ట్యూబర్ క్యులోసిస్– టీబీ) మైకోబ్యాక్టీరియమ్ ట్యూబరిక్లోసిస్ అనే సూక్ష్మ క్రిమి క్షయ వ్యాధిని కలగచేస్తుంది. రాబర్ట్ కోచ్ పరిశోధన ఫలితంగా క్షయ వంశపారంపర్యంగా కాక, ఒక బ్యాక్టీరియా వల్ల సంక్రమిస్తుందని ప్రయోగాత్మకంగా, శాస్త్రీయంగా నిర్ధారితమయింది. క్షయవ్యాధి అనేది దీర్ఘకాలిక అంటు వ్యాధి, దాని నిరంతర అనారోగ్యం మరియు మరణాల భారం భారతదేశంలో ప్రధాన ప్రజారోగ్య సవాళ్లలో ఒకటిగా ఉంది. ఇది ప్రపంచంలోని అంటు వ్యాధి వలన మరణానికి అత్యంత ముఖ్యమైన పది కారణాల జాబితాలో ఒకటిగా వుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రచురించిన నివేదిక ప్రకారం సుమారు 10 మిలియన్ల మంది క్షయవ్యాధితో బాధపడుతున్నారని సూచించింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా గెలుపునకు యువకులే సైనికులు

**- పూతలపట్టు వై.సి.పి ఎమ్మెల్యే అభ్యర్థి డా.సునీల్ కుమార్**
**- జగన్‌కు మరో అవకాశం ఇవ్వండి.. మరింత మెరుగైన పాలన అందుతుంది**
**- జిల్లా యూత్ అధ్యక్షులు హేమంత్ రెడ్డి**



**ఐరాల, మేజర్‌న్యూస్:** త్వరలో జరుగనున్న ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ విజయ సాధించాలంటే యువకులు సైనికుల పనిచేయాలని పూతలపట్టు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగన్ నెరవేర్చి మాటమీద నిలబడిన వ్యక్తిగా పేరు పొందారని ఎంఎల్ఏ అభ్యర్థి సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం ఐరాలలోని ఓ కల్యాణ మండపంలో జరిగిన పూతలపట్టు నియోజకవర్గ స్థాయి వైయస్ఆర్ యువజన విభాగం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈమేరకు యువజన నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు గత 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ నెరవేర్చక మాట తప్పిన నాయకుడిగా పేరొందారన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని చంద్రబాబు చెప్పి యువతను మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పుడు మళ్లీ అమలు కాని హామీలను ఇస్తూ మళ్లీ ప్రజలను మోసగించడానికి ప్రయత్నిస్తున్నాంన్నారు. టిడిపి హయాంలో జన్మభూమి కమిటీలు రాజ్యమేలాయన్నారు. జగన్‌కు మరో అవకాశం ఇవ్వాలని,మరింత మెరుగైన పాలన, మరింత మేలు అందుతుందన్నారు. టిడిపి, జనసేన, బీజేపీ కలయిక ఒక చెత్త కలయిక అని సునీల్ కుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా బియంఆర్ సంస్థల అధినేత మోహన్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు. ఎన్నికల సమయానికున్న డ్వాక్రా రుణాలను నాలుగు విడతలుగా మాపీ చేస్తామని చెప్పి నేటికి సంపూర్ణంగా ఆ హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నారన్నారు.అలాగే యువజన విభాగం జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ తదితర ఎన్నో పథకాలును పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నాలుగన్నరేళ్ల కాలంలోనే సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ, అమ్మఒడి, చేయూత, ఆసరా విద్యాదీవెన, వసతి దీవెన తదితర పథకాలును అమలు చేశారన్నారు. చంద్రబాబు 14ఏళ్ల పాలనలో చెప్పు శాశ్విత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు.జగన్ వైపు ధర్మం, న్యాయం ఉన్నాయని, సీఎం జగన్‌కు ప్రజలందరూ అండగా నిలవాలన్నారు.చంద్రబాబు పాలన అంతా మోసం, దగాలుతో జరిగిందన్నారు. గత ఎన్నికల సమయంలో చంద్రబాబు 600 హామీలను ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చక పోక, మ్యానిఫెస్టోను సైతం ఆన్ లైన్ లో లేకుండా చేశారన్నారు. అదే సీఎం జగన్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోను ఇంటింటికీ పంపించారన్నారు.అదే జగన్‌కు, చంద్రబాబుకు తేడా అని తెలిపారు.జగన్‌ను మళ్లీ సీఎం అయ్యేందుకు ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబుకు ప్రజాదరణ లేకనే అందరితో పొత్తు పెట్టుకుంటున్నారని, దమ్ముంటే వంటరిగా ఎన్నికల బరిలోకి దిగాలన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నాయని హేమంత్ రెడ్డి అన్నారు. కులాలు, మతాలు , పార్టీలు, వర్గాలను చూడడం లేదన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నాలుగన్నరేళ్ల పాలనలో 99 శాతానికి పైగా హామీలను నెరవేర్చి మాటమీద నిలబడే వ్యక్తిగా పేరొందరన్నారు.ప్రజల కష్ట సుఖాలలో మీబిడ్డగా, తమ్ముడిగా,అన్నగా,ఒక సేవకుడిగా కుటుంబ సభ్యుడి వలే సునీల్ కుమార్ తోడుంటారని తెలిపారు. 58 నెలల్లో ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం జగన్ 130 సార్లు బటన్ నొక్కారన్నారు. ఈ మంచి ఇలాగే జరగాలంటే.. జగనన్న కోసం రెండు బటన్‌లు నొక్కాలని,ఒకటి ఎమ్మెల్యే గా సునీల్ కోసం.. రెండోది పార్లమెంట్ ఎన్నికల కోసంమని,ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్ప బరిలో దిగుచున్నారన్నారు. 2024 ఎన్నికల్లో జగనన్నకు ఓటేస్తే.. ఆ చంద్రముఖి బెడద ఇక మీకు శాశ్వతంగా ఉండదని చంద్రగ్రహణాలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కె.మహేంద్ర, జిల్లా కార్యదర్సులు కార్తిక్ రెడ్డి, సతీష్, ప్రశాంత్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సాయి రెడ్డి, మండల అధ్యక్షులు నవీన్‌కుమార్, భార్గవరెడ్డి, జగదీష్, యువ నాయకులు,ఐటీ విభాగం నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్య విధానంలో ప్రత్యేకత ఉంది

**చంద్రగిరి మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. జి.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ మనకు ప్రస్తుతం ఎన్నో రకాల వైద్య విధానాలు ఉన్నప్పటికీ భారతీయ వైద్య రంగంలో ఆయుర్వేద వైద్య విధానం ప్రత్యేకమైనదని,ఈ విధానం ద్వారా ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న జీవనశైలి వ్యాధులకు ఆయుర్వేద వైద్యం ఉత్తమం అని తెలిపారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎ.హర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రస్తుత పట్టణీకరణ వేగంగా పెరుగుతున్నందున ప్రజల ఆహారపు అలవాట్ల మార్పులు,శారీరక శ్రమ తగ్గడం వలన అనేక జీవన శైలి వ్యాధులను ఎదుర్కొంటూ ఆనారోగ్యం పాలవుతున్నారు. ఇటువంటి తరుణంలో ఆయుర్వేద వైద్య విధానం ద్వారా ఈ దీర్ఘకాలిక వ్యాధులను తగ్గించుకోవచ్చు, ప్రజలు తమ ఆహారపు అలవాట్లలో రిఫైన్ పదార్థాలను తగ్గించి సేంద్రియ ఆహారం వైపు ముగ్గు చూపాలని దంపుడు బియ్యం, తృణ ధాన్యాలు వంటి వాటిని ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులకు రక్తపోటు మధుమేహం,కీళ్ల నొప్పులు,వాపులు వంటి వ్యాధులను పరిశీలించి వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ వి.ఎల్.ఎన్.రెడ్డి, డాక్టర్ ఎన్.వి. సరళ,డాక్టర్ పి.గణేష్ కుమార్, డాక్టర్ ఎన్. వాణి గ్రామ సర్పంచ్ టి. సుబ్రహ్మణ్యంరెడ్డి, ఆయుర్వేదిక్ కళాశాల విద్యార్థులు 150 మంది గ్రామస్తులు వైద్య పరీక్షలు జరుపుకొని చికిత్స పొందారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు.

# క్షయవ్యాధిని కట్టడి చేద్దాం... ప్రజల ప్రాణాలను కాపాడుదాం



**గూడూరు మేజర్ న్యూస్ :** దీర్ఘకాలిక ప్రాణాంతక వ్యాధుల్లో ఒకటైన క్షయ వ్యాధిని కట్టడి చేద్దాం! ప్రజల ప్రాణాలను కాపాడుదాం అంటూ డాక్టర్ రోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినం పురస్కరించుకొని గూడూరు అర్బన్ పి హెచ్ సి టిబి యూనిట్ విభాగం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యాధి నిర్మూలనకు పలు స్లోగన్లతో ర్యాలీ సాగించారు. ఈ పలువురికి వ్యాధి వ్యాప్తి, లక్షణాలు, చికిత్స పొందకపోతే దీని పర్యవసానాలు గురించి అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా ఎస్. టి.ఎస్. సురేంద్రరెడ్డి మాట్లాడుతూ అవగాహన లోపంతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ఈ వ్యాధి నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం తేవాలనిసూచించారు. మార్చి 24 – 1882 సంవత్సరంలో డా!! రాబర్ట్ కోన్ వ్యాధి కారక క్రిములైన మై కో బ్యాక్టీరియాసిస్ ట్యూబర్కులోసిస్ సూక్ష్మక్షములను కనుగొనడం జరిగిందన్నారు. ఈ వ్యాధి తీవ్రత ప్రధానంగా శరీర భాగాల్లోని ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలియజేశారు. ప్రాథమిక దశలో శరీర బరువు తగ్గిపోవడం, తరచూ జ్వరం సంభవించడం, పొడి దగ్గు లక్షణాలు ఉంటే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అందరం సమిష్టి కృషితో క్షయ వ్యాధిపై యుద్ధం ప్రకటించి క్షయ రహిత భారతదేశంగా మార్చడానికి శ్రమించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.బి. హెచ్.వి, ఇ.ప్రియాంక, ఎస్.టి.ఎల్.ఎస్, ఎన్.రాజ విక్రమ్,సూపర్వైజర్స్, ఏఎన్ఎం, ఎల్ టీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ఎస్ యూనిట్ 15 మల్లంగుంటలో ఆదివారం ఎన్ఎస్ఎస్ శిబిరం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ఇంజనీరింగ్ ఈసీఈ వలంటీర్లు, ప్రోగ్రాం అధికారిని డా.యువశ్రీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయుర్వేదం డాక్టర్లు డా.జ్ఞానప్రసూన, డా. హరినాథ్ ఆచారి విచ్చేసి ఆయుర్వేదం మన పూర్వీకులు ఇచ్చిన అమూల్యమైన సంపద అని తెలిపారు. మరొక అతిథి డి. వెంకమ రాజు మాట్లాడుతూ జాతీయ సమైక్యత గురించి, దేశ అభివృద్ధి లో యువత పోషించాల్సిన పాత్ర ఏ మేరకు వుందో వివరించారు. అనంతరం వాలంటీర్లకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.

## సత్యనారాయణ వ్రతం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** గోవర్ధన పురంలోని లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాల్గుణ పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతంను వైభవంగా నిర్వహించడం జరిగింది. లోకా ఫౌండేషన్ ఆధ్యాత్మిక విభాగం కో ఆర్డినేటర్ బొప్పన రమేష్ పర్యవేక్షణలో చేపట్టిన ఈ సత్యనారాయణ వ్రతంలో స్వామి వారి భక్తులు,భక్తి శ్రద్దలతో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.జ్యోతి ప్రజల్వన, గణపతి పూజ,లక్ష్మి పూజ, పంచ లోహ పాలికలు, నవగ్రహ పూజ, అష్ట దిక్పాలకులు, రమాదేవి సమేత సత్యనారాయణ స్వామికి సహస్ర నామ పూజలు నిర్వహించారు.ధూప,దీప నైవేద్యం సమర్పించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కథలను భక్తులను వినిపించి వివరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణా పురం పిల్లలుచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో లోకా ఫౌండేషన్ ప్రతినిధులు లోకేష్ జి, లక్ష్మిజి, భాస్కర్ రెడ్డి, పృథ్వి రవి, బాలకృష్ణ, హరిగోపాల్ రెడ్డి దామోదర్ రెడ్డి, చిన్న, శ్రీధర్ రెడ్డి, చంద్రారెడ్డి, లోకా ఫౌండేషన్ సిబ్బంది, తదితరులు భక్తులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## వాలమేడులో రక్తదాన శిబిరం



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని వాలమేడు దళిత వాడలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ప్రారంభించారు. జనసేన పార్టీ నాయకులు రౌతు శివకుమార్ ఆధ్వర్యంలో, నెల్లూరు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నెల్లూరు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు బి భాస్కర్ రక్తదానం చేయడం వల్ల ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిల్లకూరు దశరధ రామిరెడ్డి, షేక్ జలీల్ అహ్మద్,బీజేపీ గూడూరు నియోజకవర్గం ఇంచార్జి పాపారెడ్డి పురుషోత్తమ రెడ్డి, వాకాడు మాజీ జడ్పీటీసీ బత్తిన ప్రమీల, దువ్వూరు మధు రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, కోట శ్రీనివాసులు, కుంచం దయాకర్, అన్నమేటి చంద్రయ్య,తీగల సురేష్ బాబు, పంట్రంగం వసంత్ బీజేపీ నాయకులు పామంజి కృష్ణయ్య, కాలా వల్లీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై పరిశీలన



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై తహాశీల్దార్ ఎస్వి నరసింహారావు పరిశీలించారు. ఆదివారం మండలంలోని బాలిరెడ్డిపాలెం, దుగ్గరాజపట్నం నిడిగుర్తి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎంసిసికి సంబంధించిన అన్ని ప్రదేశాలను పరిశీలించారు, మండలం లో 36 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అన్ని పోలింగ్ స్టేషన్ లలో మౌలిక సదుపాయాలు కల్పనకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని కోరారు, ఎన్నికల ప్రశాంతంగా జరగాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని సిబ్బందికి తెలిపారు. సెల్వరాజ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ ప్రదర్శన



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఓం శక్తి గుడి వద్ద నుండి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బివిఎం శివశంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం1500 మందితో పట్టణంలోని పురవీధుల గుండా భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బివిఎం శివశంకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీకి ప్రత్యేక హెూదా, విభజన చట్టంలోని అంశాలన్నీ అమలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి మరల కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఫైరోజ్, సుధాకర్‌లతో పాటు నాయకులు కార్యకర్తలుభారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్న సేవాసమితి ఆధ్వర్యంలో తాగునీరు



**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలో ఉన్న టిడ్కో వసతి గృహాలలో త్రాగునీటి సమస్య తీర్చేందుకు జగనన్న సేవా సమితి ఆద్వర్యంలో నీటి సరఫరాకు శ్రీకారం చుట్టారు. కొద్ది రోజులుగా తాగునీటి ఎద్దడితో నేపథ్యంలో జెడ్పీటిసి యామిని నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారు. గత వారం రోజులుగా కండలేరు నుండి గూడూరుకు తాగునీటి సరఫరా అవుతున్న పైప్లైన్ పూర్తి స్థాయిలో దెబ్బతినడంతో పట్టణం మొత్తం త్రాగునీటికి అంతరాయం ఏర్పడింది. ఇందులో భాగంగా టిడ్కో వసతి గృహాలలో పూర్తిగా త్రాగునీటి సరఫరా ఆగిపోయి అక్కడ నివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఆదివారం జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఊటుకూరు మహేందర్ రెడ్డి, గూడూరు జడ్పీటీసీ ఊటుకూరు యామిని ఆదేశాల మేరకు సమితి సభ్యులు తాగునీటి సరఫరాకు వాటర్ ట్యాంకు ద్వారా అక్కడి ప్రజలకు త్రాగునీరు అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ త్రాగునీరుకి అంతరాయం ఏర్పడి గత వారం రోజులుగా టిడ్కో గృహాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో పురపాలక సంఘం అధికారులు పట్టణంలోని పలు ప్రాంతాలలో నీటి ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేస్తున్నారని తెలిపారు. టిడ్కో గృహాలలో కూడ సమస్య ఉండడంతో తాము తమ వంతుగా జగనన్న సేవా సమితి వ్యవస్థకు అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సేవా సమితి ఆధ్వర్యంలో తాము అండగా ఉంటూ తాగునీటి సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగనన్న సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తేజ్ జన్మదిన వేడుకల్లో మెగా రక్తదాన శిబిరం

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ జన్మదిన వేడుకలు భాగంగా చిరంజీవి సేవా సంఘం ఆధ్వర్యంలో సూళ్లూరుపేట పట్టణం నందు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా ఎపిక్ థియేటర్ మేనేజర్ రాజారెడ్డి విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. చిరంజీవి సేవా సంఘం అధ్యక్షుడు మాభాష మాట్లాడుతూ మా అన్నయ్య డాక్టర్ పద్మభూషణ్ చిరంజీవి సేవా స్ఫూర్తితో మెగా పవర్ స్టార్ జన్మదిన



వేడుకల్లో భాగంగా సూళ్లూరుపేట పట్టణం నందు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించామన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 63 మంది రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారని రక్త దానం చేసిన మెగా అభిమానులకు జన సైనికులకు పట్టణ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. పట్టణంలో ఎవరికి రక్తం అవసరమైనా మమ్మల్ని సంప్రధిస్తే మా వంతు బాధ్యతగా రక్తమందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి సేవా సంఘం సభ్యులు హరిబాబు,శివ, రేవంత్,బాబు,కోటి, శ్రీరామ్, సూర్య, చరణ్, సురేంద్ర, నాగరాజు,, జనసేన నాయకులు రమణ, రాజా, దాస్, రాము, కమ్యూనిస్టు పార్టీ నాయకులు రియాజ్, ఎక్స్ కౌన్సెలర్ అలవల హైమావతి, ఆటో యూనియన్ సభ్యులు బాలాజీ, భాష, నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మోటివేటర్ మధుసూదన్ రావు, అధిక సంఖ్యలో రామ్ చరణ్ అభిమానులు పాల్గొన్నారు.

## క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే టీబి వ్యాప్తికి మూలం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే టీబీ వ్యాప్తికి మూలమని సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యురాలు డాక్టర్ మానస చెప్పారు.ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల సీనియర్ టీబీ సూపర్వైజర్ అనూష ఆధ్వర్యంలో జరిగిన క్షయ వ్యాధి నిర్మూలన ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ క్షయ వ్యాధి ముఖ్యంగా ఊపిరితిత్తులపై పని చేస్తుందన్నారు. ట్యూబర్ కోలోసిస్ బ్యాక్టీరియా వల్ల క్షయ వ్యాధి వస్తుందన్నారు. క్షయ వ్యాధి సోకితే దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, కఫంలో రక్తం పడడం వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. అయితే క్షయ వ్యాధిగ్రస్తులు తుమ్మినప్పుడు గాలి బిందువుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. రోగనిరోధక శక్తి బలహీనంగా ఉండే వ్యక్తులకు ఈ వ్యాధి సరవేగంగా వ్యాప్తి చెందుతుంది అన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు కనిపించగానే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గల్ల, చర్మం, ఛాతి ఎక్స్రే వంటి పరీక్షలు చేసుకోవాలని ఆమె సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నుంచి తొమ్మిది నెలల వరకు మందులు వాడాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించి యాంటీబయోటిక్స్ ఐసోనియాజిడ్, రిఫామ్ ఫిన్, ఇతాంబుటాల్ తదితర మందులను వైద్యుల పర్యవేక్షణలో వాడాలన్నారు.ప్రస్తుతం ఈ వ్యాధి ఇతర దేశాలతో పోలిస్తే మనదేశంలో ఎక్కువగా ఉందన్నారు. స్థానిక



సీనియర్ టీబీ సూపర్వైజర్ అనూష మాట్లాడుతూ క్షయ వ్యాధికి సంబంధించిన వైద్య పరీక్షలు చేసుకోవడానికి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక విభాగం ఉందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీతో పాటు నిక్షణ పోషణ యోజన పథకంలో నెలకు రూ. 500లు ఇస్తారన్నారు. ఇదే తరహాలో సత్యవేడు మండలం దాసు కుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్,దాసు కుప్పం పిహెచ్సి ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం, హెల్త్ సూపర్వైజర్ నాగజ్యోతి,హెడ్ నర్స్ పార్వతి, ఫార్మసిస్టు భార్గవి, పలువురు నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మావిళ్ళపాడు గ్రామంలో ఉన్న ఆదర్శ కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు ఈనెల అనగా మార్చి 28వ తేదీ నుండి మే నెల 22వ తేదీ వరకు ఆన్ లైన్‌లో అప్లై చేసుకోవచ్చు అని ఆ కళాశాల ప్రిన్సిపాల్, సిహెచ్. సుమలత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అప్లై చేసుకునేందుకు కావలసిన అర్హత, సంబంధిత జిల్లాలలో ప్రభుత్వం, ప్రభుత్వంచే గుర్తింపు పొందిన పాఠశాలలో 10.వ తరగతి ఉత్తీర్ణతలైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లోగాని, కళాశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చు.



దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ,22-05-2024. సీట్లు కేటాయింపు 10.వ తరగతి మార్కులు, మెరిట్రీ ద్వారా, రిజర్వేషన్ రూల్స్ ప్రకారము ఇవ్వబడును. ఇతర వివరాల కొరకు ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించండి. మరిన్ని వివరాలకు ఈ కింద తెలుపబడిన ఫోన్ నెంబర్లను సంప్రదించండి. 7032996508, 9160995629, 9502097754, 8328546632, ఈ నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవలసిందిగా కోరడమైనది. దరఖాస్తుకు ఫీజు, ఓసి, బీసీ, ఈ.డబ్ల్యు.ఎస్ లకు 200రూపాయలు ఎస్సీ.ఎస్టీ వారికి 150రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# అనుపల్లి పంచాయతీలో వైకాపాకి భారీ షాక్...

- సైకిల్ ఎక్కిన 35 వైసీపీ సానుభూతి కుటుంబాలు...
- అందరికీ అండగా ఉంటానని పులివర్తి నాని భరోసా..
- రహదారిలోని గుంతలకు నాలుగున్నర సంవత్సరం తరువాత ప్యాచ్‌వర్క్‌లు..



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపల్లి పంచాయతీలో వెకాపాకి భారీ షాక్ తగిలింది. సీనియర్ వైసీపీ నేత, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి పార్టీని వీడారు. ఆదివారం ఆయన అనుచరులు, 35 వైసీపీ సానుభూతి కుటుంబాలు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. పులివర్తి నాని వారిని పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం బహిరంగ సభలో పులివర్తి నాని ప్రసంగించారు. 2018లో జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తుండగా ఇదే ప్రాంతంలో డికేటి భూములకు పట్టాలు మంజూరు చేయిస్తానని హామి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సిఎం జగన్ కు అత్యంత సన్నిహితుడు అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని హామీ ఏమైందని ప్రశ్నించారు. 10 ఏళ్లుగా అధికారంలో ఉండి రాయలచెరువు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేక పోయారని విమర్శించారు. అనుపల్లి నుంచి ఉప్పుల వంక మీదుగా పనబాకం వరకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.నాలుగు పదవులు అడ్డం పెట్టుకొని అడ్డదిడ్డంగా సంపాదించుకున్నారే ఏ ఒక్క సమస్యకు పరిష్కారం చూపలేదని మండిపడ్డారు. అనుపల్లి, రామచంద్రాపురం, తిరుపతి రహదారి గోతులు ఏర్పడి అధ్వాన్నంగా ఉన్నా పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. నాలుగున్నర సంవత్సరాల తరువాత రహదారిలోని గుంతలకు ప్యాచ్ వర్క్ ఎన్నికలకు ముందు రహదారులు గుర్తుకు వచ్చాయా అంటూ పులివర్తి నాని ప్రశ్నించారు. నాపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి అలాగే నియోజకవర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తానని పులివర్తి నాని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, బిజెపి మండల అధ్యక్షులు జనార్దన్ నాయుడు, జనసేన మండల అధ్యక్షులు సంజీవ హరి రాయల్,మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, కొరహరి హరి ప్రసాద్ నాయుడు, నరసింహారెడ్డి మధుసూదన్ రెడ్డి, జేడీ జగన్, లెక్కల సురేంద్ర నాయుడు, నడవలూరు సాయి కుమార్ రెడ్డి, ఎస్సీ నాయకులు ఎస్ ఎస్ ఎల్ అధ్యక్షులు చిరంజీవి, హరి,రవి, చిరంజీవి రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, అనుపల్లి పంచాయతీ టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ బిందు మాధవి, రామచంద్రపురం మండలం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు జవ్వాది ప్రకాష్ యాదవ్,మునిరత్నం నాయుడు, బొడ్డు మదు రాయల్,కొర్లకుంట నరసింహారెడ్డి, కానాల ప్రసాద్ రెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, సోమశేఖర్ రాయల్, బండి రమణారెడ్డి, సోమశేఖర్ శెట్టి ,చిట్టిబాబు రెడ్డి, కృష్ణమూర్తి శెట్టి, మహేష్ రాయల్, గురు స్వామి రాయల్, ఎల్, రూప చంద్ర రాయల్, గుండు కాయల బాబు, గుండు కాయల నడిపొదు, శివాజీ, గుర్రం దేవరాజు రెడ్డి, ఎద్దుల దొరస్వామి రెడ్డి, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని జగ్గరాజు పల్లి వద్ద ఒక వివాహానికి హాజరై తిరుగు ప్రయాణంలో ఉన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దారిలో రెండు ఆటోలు ఢీకొని యాక్సిడెంట్ అయిన సంఘటన చూసి వెంటనే గాయపడిన వారిని తన వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అలాగే వారి అవసరాలకు రూ.10,000లు అందజేశారు. ఆక్సిడెంట్‌లో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఏమైనా అవసరమైతే తిరుపతికి కూడా తరలించాలని అధికారులకు ఆదేశించారు. గతంలో కూడా శ్రీకాళహస్తి నియోజక వర్గం లో జరిగిన ఎన్నో యాక్సిడెంట్లో గాయపడిన వారిని తన వాహనంలో ఆసుపత్రికి తరలిస్తూ మానవత్వం చాటుకున్న విషయం మనందరికీ తెలిసిందే. అలాగే ఏర్పేడులో తెలుగుదేశం ఇసుక మాఫియా ధన దాహానికి బలైన క్షతగాత్రులను రక్షించడానికి హుటాహుటిన ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రులను తన కారులో తిరుపతి ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన వారిని తనే స్వయంగా ట్రాక్టర్లో వేశారు. చనిపోయినవారి ప్రతి కుటుంబానికి 50,000 ఇచ్చి ఆదుకున్నారు.



# జగన్ భూ హక్కు చట్టం అత్యంత ప్రమాదకరం

## తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** అధికార జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూహక్కు చట్టం అత్యంత ప్రమాదకరమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు. సిఆర్ రాజన్ తెలిపారు. ఆదివారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయమైందన్నారు. అధికార పార్టీ భూదాహానికి కడప జిల్లా ఒంటిమిట్టకు చెందిన పాల సుబ్బారావు కుటుంబం బలి కావడమే నిదర్శనం అన్నారు. మైనింగ్, ఇసుక మాఫియా తో పాటు అక్రమ మార్గంలో గంజాయి రవాణా చేస్తూ కోట్లు గడిస్తున్న వైకాపా పెద్దలు రాష్ట్రంలోని భూ దోపిడీకి పాల్పడేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. జీవో నెంబర్ 3ని రద్దు చేసేంతవరకు తెలుగుదేశం పార్టీ పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఇంచార్జ్ చిట్టిబాబు, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో తెలియజేస్తున్న జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

**- చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తన వంతు కృషి చేస్తానని చిత్తూరు పార్లమెంట్ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఆదివారం బెంగళూరులోని ఆంధ్రప్రదేశ్ ఐటి ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి పలమనేరు టిడిపి అభ్యర్థి అమర్నాథ్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ ఐటీ రంగానికి గుర్తింపు తెచ్చింది చంద్రబాబు నాయుడే నని చెప్పారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అప్పటి రాజధాని హైదరాబాద్‌ను ఐటి పరంగా పలు రకాలుగా అభివృద్ధి చేసి అనేక కంపెనీలను తీసుకొచ్చి సామాన్య మధ్యతరగతి చెందిన వేలాది మందికి ఐటి పరంగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఐటీ రంగా సంస్థలు ఏర్పాటుతో పాటు అనంతపురంలో కియా వంటి సంస్థలు వచ్చి వేలాది మందికి ఉపాధి అవకాశాల్లో దక్కయన్నారు. అయితే గత ఐదేళ్లగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా పలు కంపెనీలు రాష్ట్రానికి రావడానికి మక్కువ చూప లేకపోతున్నాయి. తద్వారా వేలాది మంది నిరుద్యోగులు చెన్నై బెంగళూరు వంటి ప్రాంతాలకు ఉద్యోగ అవకాశాల కోసం వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల చిత్తూరు జిల్లాలోని అమర్ రాజా వంటి బహుళ జాతి సంస్థ మూతవడంతో అనేకమంది నిరుద్యోగులు వీధిని పడ్డారన్నారు. వైసిపి ప్రభుత్వం విధానాల వల్ల రాష్ట్రంలో పలు పారిశ్రామిక సంస్థలు మనగడ ప్రశ్నార్థకంగా మారిందని ,కొన్ని పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్ళిపోతుండగా మరికొన్ని పరిశ్రమలు మూతపడే పరిస్థితికి వచ్చాయని. దీంతో ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్య అభ్యసించిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కడం గగనమైందన్నారు. కారణంగా వేలాదిమంది యువత ఉద్యోగ అవకాశాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఐటి రంగానికి పూర్వం వైభవం దక్కుతుందని పేర్కొన్నారు. నేడు బెంగళూరు చెన్నై పూనే తదితర రాష్ట్రాల్లో ఐటీ రంగంలో మన రాష్ట్రానికి చెందిన అనేకమంది ఉపాధి పొందుతున్నారు అంటే అది చంద్రబాబు నాయుడు ముందు చూపే అన్న విషయాన్ని ప్రతి ఐటీ ఉద్యోగి గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నేడు రాష్ట్రంలో సామాన్య మధ్యతరగతి కుటుంబాల పిల్లల సైతం ఐటి పరంగా వేలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్నారంటే అది చంద్రబాబు నాయుడు పెట్టిన బిక్ష అన్న విషయాన్ని గుర్తించాల్సి ఉందన్నారు. తిరిగి రాష్ట్రంలో ఐటీరంగం పూర్వ వైభవం పొందాలంటే విజన్ ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉందని ఈ విషయాన్ని ఐటీ ఉద్యోగులు విజ్ఞప్తితో ఆలోచించి రాష్ట్రంలో తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యే విధంగా కృషి చేయాలని పిలుపుని చ్చారు. తాను చంద్రబాబు నాయుడు స్ఫూర్తి తోనే ఉన్నత ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చా నని చెప్పారు. చిత్తూరు పార్లమెంట్ సెగ్మెంట్ ను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపి నిరు ద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిం చడానికి కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో ఐటీ ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.



# పట్టణంలో టీడీపీలోకి భారీ చేరికలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 18 వవార్డు మాజీ తిరుముల తిరుపతి దేవస్థానం చైర్మన్ కనుమూరి బాపిరాజు సన్నిహితులు సీనియర్ వైసీపీ నాయకులు లక్కమనేని మధు 1000 మందితో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆహ్వానించారు. శ్రీకాళహస్తి పట్టణం వేలం పాలెం వద్ద నుంచి మూడు వేల మందితో భారీ ర్యాలీగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుని బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన లక్కమనేని మధు ర్యాలీలో పాల్గొన్న బొజ్జల సుధీర్ రెడ్డి బొజ్జల రిషితా రెడ్డి బొజ్జల బృందమ్మ, జంగాలపల్లి తులసి రామి రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి సోదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారుమాజీ కౌన్సిలర్ రవీంద్ర బాబు,సాయి,నవీన్ వారి మిత్ర బృందం,గౌస్ బాషా,మస్తాన్, అబ్దుల్ కరీమ్,షేక్ మైను,రంగచారి, సురేంద్ర,లక్ష్మణ్, లక్ష్మీపతి మరియు వారి మిత్రబృందం 1000 మంది లక్కమనేని మధు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.



తెలుగుదేశం పార్టీలో చేరుతున్న శ్రీకాళహస్తి లక్కమనేని మధు అనుచరులు

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116















### తిరుమలలో ఘనంగా ముగిసిన

# శ్రీవారి తెప్పోత్సవాల దృశ్యాలు





## డాట్‌తో టీబీకి చెక్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆరు నెలల నిరంతర డాట్ కోర్సు వాడటం ద్వారా టీబీ వ్యాధి గ్రస్తులు ఆ వ్యాధి నుంచి విముక్తి పొందచ్చని ఏరియా ఆ సుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి సూచించారు. శ్రీకాళహస్తి టీబీ యూనిట్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ క్షయ నివారణా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు ఏరియా ఆసుపత్రి నుంచి పట్టణ వీధుల గుండా వ్యాధి నివారణపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉంటే ప్రభుత్వాస్పత్రిలో గల్లపరీక్షలు చేసుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే డాట్స్ చికిత్స ద్వారా 6 నుంచి 8 నెలల్లోపు సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని స్పష్టం చేశారు. క్షయవ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం నెలకు రూ.500 పెన్షన్ సౌకర్యం కల్పిస్తోందని తెలిపారు. వ్యాధిపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహన వస్తే సమూలంగా పారదోలడం సాధ్యమవుతుందని వివరించారు. కార్యక్రమంలో టీబీ విభాగ సూపర్వైజరు రామకృష్ణ, స్కిట్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లత, ఎల్టీ గుణవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరిశుద్ధ మట్టెలాదివారం వేడుకలు

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** స్థానిక బేరిపేటలోని పేతులూరు లూథరు సంఘం వారు మట్టెలాదివారాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం క్రైస్తవ పెద్దలు సమక్షంలో పెద్ద చర్చి నుండి బేరిపేట పురవీధులలో మట్టల పండగ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కళాచంద్ ఆధ్వర్యంలో పెద్దలు,పిల్లలు మట్టలు చేత పట్టి ప్రభువును స్మరిస్తూ ప్రార్థనలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లూథరన్ చర్చ్ పాస్టర్ పండుగ విశిష్టతను గూర్చి వివరించారు. యెరూషలేంలోకి యేసుక్రీస్తు ప్రభువు విజయవంతమైన ప్రవేశమైన 40 దినాలు క్రీస్తు శ్రమల కాల ధ్యానములలో పరిశుద్ధ వారంలోనికి ప్రవేశంతో పునరుద్దాన పండగకు ఒక వారం ముందు మట్టల ఆదివారం పండుగ జరుపుకుంటారన్నారు. పరలోకం నుండి భూలోకానికి ప్రజలందరి పాపముల విషయమై, పాప పరిహారార్థం బలిగా అర్పించబడి పునరుద్దానం ద్వారా నిత్య రాజ్యము లోనికి మహిమ ప్రవేశం కలిగేలా ప్రజలందరూ. విశ్వాసము, ప్రేమ, నిరీక్షణ, కలిగి ఉండేలా ప్రాణ త్యాగం చేయుటకు సిద్ధపాటుగా యెరూషలేము లోనికి ప్రవేశించుటకు ఆహ్వానం పలుకుతూ, తాటి ఆకులు ఖర్జూర మట్టలు, ఈత మట్టలు, వాటిని సిలువు ఆకారంతో అందంగా అలంకరించి చేతపట్టి కీర్తనతో శృతి చెల్లించెదరు అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు పలువురు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు మడుగులో పడి బాలుడు మృతి

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విశ్వనాథ పుర అగ్రహారానికి చెందిన పాకంమణి, రమణమ్మ కుమారుడు పాకం జస్వంత్ ( 17 )అనే బాలుడు ఆదివారం ప్రమాదవశాత్తు మడుగులో పడి మృతి చెందాడు. దగ్గరలో ఉన్న మడుగులో బట్టలు ఉతకడానికి వెళుతున్న తల్లితో తోడుగా వెళ్ళాడు. తల్లి బట్టలు ఉతుకుతూ ఉండగా బాలుడు నీళ్లల్లో మునుగుతూ ప్రమాదవశాత్తు లోతులోకి వెళ్లడంతో వెంటనే దగ్గరలో ఉన్న పశువుల కాపరిని అరవగా వచ్చి బయటకుతీశారు.ఊపిరాడకపోవడంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందాడు. మృతి చెందిన బాలుని తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తుంటారు వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## విద్యుదాఘాతంతో పూరె గుడిసె దగ్ధం



**కుప్పం, మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని బైరుగానపల్లి సమీపంలో ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించింది. పాడి రైతు లక్ష్మమ్మకు చెందిన పూరింటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు ఎగిసిపడటంతో పూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ అగ్ని ప్రమా దంలో ఒక ద్విచక్రవాహనం పూర్తిగా దగ్ధం కాగా ఆవులు స్వల్ప గాయాలతో బయటపడ్డాయి. ప్రభుత్వం నష్ట పరిహారం అందజేయాలని రైతు కోరుతున్నారు.

# అశ్వ వాహనంపై ఊరేగిన శ్రీవారు

**సోమల, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆవులపల్లి లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారు అశ్వ వాహనంపై ఆసీనులై పురవీధులలో ఊరేగారు. ఉదయం స్వామి వారి మూల విగ్రహానికి ప్రత్యేక అలంకరణలు చేసి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను అశ్వ వాహనంపై అధీష్టింపజేసి ఆలయం వద్ద నుండి పత్రపల్లె సమీపంలోని పారువేట మండపం వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అక్కడ స్వామి వీక్షిస్తుండగా ఫార్వేట్ ఉత్సవాన్ని గ్రామస్తులు ఆలయ పూజారులు టిటిడి అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించి తిరిగి స్వామి వారిని ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చారు. సాయంత్రం దోపు తిరుణాలను నిర్వహించి స్వామివారికి కర్పూర హారతులను అందజేశారు. కమ్మ నాయుళ్ళ సంఘం ఆధ్వర్యంలో ఉభయము నిర్వహించగా అన్నదానము జరిపించారు.



# ఎన్నికలపై ప్రజలకు అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో నేపథ్యంలో తిరుపతి రూరల్ మండలం పరిధిలోని గ్రామాల ప్రజలకు ఎన్నికలపై పోలీసులు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఓటర్లకు ఓటు హక్కు పై అవగాహన ప్రచారాన్ని తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ తమీమ్ అహ్మద్ కల్పించారు. ఈ మేరకు ఆదివారం మల్లవరం, మల్లగుంట, చిగురువాడ, పేరూరు పంచాయతీలలో రానున్న ఎన్నికలలో ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయ రోగ నివారణ లక్ష్యం

### క్షయ లక్షణాలు ఉంటే వైద్య పరీక్షలు చేయించుకోవాలి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ

**చంద్రగిరి మేజర్‌న్యూస్:** ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రం (ఆర్ హెచ్‌టిసి)హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.శశికళ ఆధ్వర్యంలో,ఆదర్శ గ్రామీణ పరిశోధన విభాగం (ఎం ఆర్ హెచ్ ఆర్ యు) భాగస్వామ్యంతో వెంకటం పేట గ్రామమునందు అవగాహన కార్యక్రమము, ర్యాలీ నిర్వహించడం జరిగినది . డాక్టర్ శశికళ మాట్లాడుతూ క్షయ వ్యాధి ఉన్న వ్యక్తి నుండి మాట్లాడునప్పుడు





గాలి తుంపర్ల ద్వారా మరొకరికి వ్యాపిస్తుంది.రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి మందగించటం నీరసం, బరువు తగ్గడం, సాయంత్రం వేళల్లో జ్వరము తలనొప్పి రావడం ఉన్నట్లయితే వెంటనే గల్ల పరీక్షను చేయించుకోవాలని తెలిపారు క్షయ జబ్బు అనేది ఏ వయసు వారికైనా రావచ్చును ఇది శరీరంలోని గోళ్ళు,వెంట్రుకలకు మినహాయించి అన్ని అవయవాలకు వస్తుంది. పొగ త్రాగడం కాలుష్య కారకమైన కర్మాగారాలలో పనిచేయడం, వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్న , తీవ్ర పోషక లోపం ఉన్న వారు ఎక్కువగా ఈ క్షయ వ్యాధి బారిన పడే అవకాశం ఉంటుంద నీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెన్నెల సాహితీ డాక్టర్ ప్రసాద్,డాక్టర్ సౌమ్య ప్రియ, హౌస్ సర్జన్లు ప్రీతి సౌమ్య హెల్త్ ఎడ్యుకేటర్ టాటా బాయి, పిహెచ్ఎన్ పద్మావతి ,సూపర్వైజర్ ప్రమీల, సుబ్బలక్ష్మి, గిరిజ శశిరేఖ, వెంకటంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.